# మోడల్ స్కూల్ ఇంటర్ ప్రవేశాలు

**ఏప్రిల్ 30 వరకు గడువు**



**నేటి సాక్షి, పాములపాడు:** పాములపాడు ఏపీ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను జూనియర్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నాగ రవీంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో అందుబాటులో ఉన్న ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ కోర్సుల్లో ప్రతి విభాగానికి 40 సీట్ల చొప్పున మొత్తం 160 సీట్లు ఉన్నాయని ఆయన వివరించారు. అర్హులైన అభ్యర్థులు మీ సేవ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు ప్రక్రియ మార్చి 20 నుండి ప్రారంభమై, ఏప్రిల్ 30వ తేదీ వరకు గడువు ఉంటుందని వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. తమ విద్యాసంస్థలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన బోధన అందిస్తున్నామని, విశాలమైన క్రీడా మైదానం, మెరుగైన వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ఇక్కడ చదివిన విద్యార్థులు ఐఐటీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో సీట్లు సాధిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

**చెన్నూర్ సిఐ బన్సీలాల్**



**నేటి సాక్షి మంచిర్యాల జిల్లా :** చెన్నూరు మండలం సుబ్బారాంపల్లి వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను చెన్నూర్ టౌన్ సీఐ బన్సీలాల్ తమ సిబ్బంది తో కలిసి దాడులు నిర్వహించి ఇసుక ట్రాక్టర్ లను పట్టుకున్నారు. మండలంలోని సుబ్బరాంపల్లి వాగు సమీపంలోని అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకని రాత్రి సమయంలో గుట్టుచప్పుడు కాకుండా ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు ఒక జేసీబీ ని పోలీసులు పట్టుకొని పోలీసు స్టేషన్ కు తరలించారు. అదే క్రమంలో పొక్కూర్ సమీపంలో గోదావరి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్ చేయగా మరో రెండు ట్రాక్టర్లు పరారీలో ఉన్నాయి.పట్టుబడ్డ మూడు ట్రాక్టర్లు ఒక జేసీబీ ని తదుపరి విచారణ నిమిత్తం మైనింగ్ అధికారులకు అప్పగిస్తామని సిఐ బన్సీలాల్ అన్నారు,మరియు చెన్నూరు గోదావరి తీరా ప్రాంతాల నుంచి ఎలాంటి అక్రమ రవాణా జరుగుతలేదని జిల్లా మైనింగ్ అధికారులు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చెప్పిన నాల్గురోజులు కాకముందే పోలీసులు అక్రమ ఇసుక రవాణా పై పోలీసులు ఏకకాలంగా దాడులు చేసి ట్రాక్టర్లు పట్టుకోవడం చర్చనీయంగ్గా మారింది ఇందులో ఎవరెవరు ఉన్నారో వేచి చూడాలి మరి...

# అహ్మదీపూర్‌లో ఉచిత వైద్య శిబిరం




**నేటి సాక్షి గజ్వేల్ :** అహ్మదీపూర్ గ్రామంలో పీహెచ్‌సి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బ్యాగారి ప్రభాకర్, మెడికల్ ఆఫీసర్ డా. ప్రణయ్ రాజ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో స్త్రీరోగ, శిశు, కంటి, ఎముకల (ఆర్థోపెడిక్), దంత, సాధారణ వైద్య నిపుణులు పాల్గొని గ్రామస్తులకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. క్లస్టర్ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకుని ఔషధాలు పొందారు. పేద ప్రజలకు నిపుణ వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రజలు ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కుమారస్వామి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు అహ్మద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నిజామోద్దీన్, మహిపాల్ రెడ్డి, సంపత్ రెడ్డి, రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన ఎస్పీ డాక్టర్ వినీత్



**నేటి సాక్షి, నారాయణపేట :** నారాయణపేట జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రతీక్ జైన్‌ను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్ కార్యాలయంలో ఆయనకు పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, అభివృద్ధి పనుల అమలు మరియు శాఖల మధ్య సమన్వయంపై ఇరువురు అధికారులు చర్చించుకున్నారు. జిల్లా సంక్షేమం కోసం పోలీస్, రెవెన్యూ శాఖలు సమిష్టిగా పనిచేస్తాయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# సాంప్రదాయ కళలను కాపాడడం మనందరి బాధ్యత




**నేటి సాక్షి, జగిత్యాల బ్యూరో (రాధారపు నర్సయ్య):** జగిత్యాల పట్టణంలోని పాత బస్టాండ్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన 'శ్రీ శివ కేశవ క్లాసికల్ డాన్స్ స్టూడియో'ను జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దావ వసంత సురేష్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగిత్యాల పట్టణంలో సాంప్రదాయ నాట్య కళాశాలను ప్రారంభించడం ఎంతో అభినందనీయమని అన్నారు. మన పూర్వీకులు మనకు అందించిన గొప్ప సంస్కృతిని, కళలను కాపాడి భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్టూడియో నిర్వాహకురాలు బట్టు దేవిప్రియను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టి.యు.డబ్ల్యూ.జే (ఐజేయు) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాలచారి, సోషల్ డిజిటల్ మీడియా రాష్ట్ర కమిటీ సభ్యుడు టీ.వీ. సూర్యం, శ్రీ వెడ్డింగ్ ఇంటీరియర్ డిజైనర్ పావని మరియు పలువురు కళాభిమానులు పాల్గొన్నారు. వార్త ప్రచురణకు సిద్ధంగా ఉంది. దీనికి సంబంధించి ఏదైనా ఫోటో క్యాప్షన్ లేదా సోషల్ మీడియా షార్ట్ నోట్ సిద్ధం చేయమంటారా?

# శాంతినగర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే పంపిణీ చేయాలి




- సిపిఎం డిమాండ్

**నేటి సాక్షి, సిరిసిల్ల (శివకుమార్):** సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్ వద్ద నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అర్హులైన నిరుపేదలకు వెంటనే పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అమృత లాల్ శుక్ల కార్మిక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శాంతినగర్ వద్ద ఇళ్లు కట్టి నాలుగేళ్లు కావస్తున్నా, లబ్ధిదారులను ఎంపిక చేసి రెండేళ్లు దాటినా పంపిణీ చేయకుండా కాలయాపన చేయడం అన్యాయమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 106 మందిని ఎంపిక చేసి ఇవ్వలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర ఏళ్లు గడుస్తున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. నిర్వహణ లేక కట్టిన ఇళ్లు పాడైపోతున్నాయని, అవి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాలుగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్ల పట్టణంలో వెయ్యికి పైగా ఇళ్లు లేని నిరుపేదలు ఉన్నారని, ఎన్నికల హామీ ప్రకారం వారికి ఇందిరమ్మ ఇళ్లు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శాంతినగర్‌తో పాటు మండెపల్లి, పెద్దూరులో ఖాళీగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే పంపిణీ చేయాలని కోరారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ పోరాటంలో ఇళ్లు లేని నిరుపేదలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# కసాయి భార్య.. కడతేర్చేందుకు స్మశానంలో వదిలేసిన వైనం!

- కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న భర్తపై కుటుంబ సభ్యుల అమానుషం
- చావుకు చేరువలో ఉన్నాడని కాటికాడ వదిలేసి వెళ్లిన భార్య
- స్థానికుల అప్రమత్తతతో ప్రాణాలతో బయటపడ్డ బాధితుడు శ్రీధర్
- జగిత్యాలలో కలకలం రేపిన ఘటన.. విచారణ చేపట్టిన పోలీసులు

**నేటి సాక్షి, జగిత్యాల బ్యూరో(రాధారపు నర్సయ్య):** జగిత్యాల పట్టణంలో మానవత్వాన్ని మంటగలిపే దారుణ ఘటన చోటుచేసుకుంది. రెండు కిడ్నీలు పాడై ప్రాణాపాయ స్థితిలో ఉన్న భర్తను కాపాడుకోవాల్సిన భార్య, సాటి మనుషులు అన్న విచక్షణ మరిచి స్మశానవాటికలో వదిలేసి వెళ్లడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. శ్రీధర్ అనే వ్యక్తి గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మంచాన పడ్డాడు. ఆర్థిక భారమో లేక కనికరం లేనితనమో తెలియదు కానీ, అతని భార్య మరియు కుటుంబ సభ్యులు శ్రీధర్‌ను పట్టణంలోని స్మశానవాటికలో వదిలిపెట్టి వెళ్లిపోయారు.

**స్థానికుల చొరవతో దక్కిన ప్రాణం:**

స్మశానంలో మూలుగుతున్న శ్రీధర్‌ను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి ఆసుపత్రికి తరలించారు. సమయానికి వైద్యం అందడంతో అతను ప్రాణాపాయం నుండి తప్పించుకున్నాడు. ప్రస్తుతం శ్రీధర్ ఆసుపత్రిలో కోలుకుంటున్నట్లు సమాచారం. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కిడ్నీ బాధితుడిని అంతటి దారుణమైన స్థితిలో వదిలేసిన కుటుంబ సభ్యులపై కఠిన చర్యలు తీసుకునే దిశగా పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారు.

**సమాజంలో మంటగలుస్తున్న విలువలు:**



అనారోగ్యంతో ఉన్న వ్యక్తిని కంటికి రెప్పలా చూసుకోవాల్సిన వారే కాటికాడ వదిలేయడంపై సామాజిక వర్గాల నుండి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రాణం కంటే ఏదీ ముఖ్యం కాదని, ఇలాంటి ఘటనలు సమాజంలో విలువల పతనానికి నిదర్శనమని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కొందరు దాతలు, సామాజిక సంస్థలు శ్రీధర్ వైద్య ఖర్చుల కోసం ముందుకు వస్తున్నారు.

# రాగి అంబలి దాత.. తీలేరు వెంకారెడ్డి తాత



- 40 ఏళ్లుగా నిరంతరాయంగా సేవ
- వేసవి తాపం తీర్చేందుకు అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి
- తాత, తండ్రి అడుగుజాడల్లో మూడు దశాబ్దాలకు పైగా ఉచిత అంబలి పంపిణీ
- అంతర్రాష్ట్ర రహదారిపై ప్రయాణికులకు వరంగా మారిన తీలేరు అంబలి కేంద్రం
- మే నెల వరకు మూడు నెలల పాటు సాగనున్న సేవా కార్యక్రమం

**నేటి సాక్షి, నారాయణపేట,(ఇమామ్ సాబ్) :** నారాయణపేట జిల్లా మరికల్ మండల పరిధిలోని తీలేరు గ్రామ స్టేజీ వద్ద శుక్రవారం రాగి అంబలి కేంద్రాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే. ప్రశాంత్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. గత 40 ఏళ్లుగా వేసవి కాలంలో నిరంతరాయంగా కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమం ఈ ఏడాది కూడా ఘనంగా మొదలైంది. అప్పటి అమరచింత మాజీ ఎమ్మెల్యే కే. వీరారెడ్డి కుటుంబీకులు తమ సొంత గ్రామంలో బాటసారుల దాహం తీర్చేందుకు ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గతంలో తీలేరు గ్రామ సర్పంచ్‌లుగా సేవలు అందించిన కే. వెంకారెడ్డి, కే. వజ్రమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు వీరారెడ్డి ఈ సంప్రదాయాన్ని కొనసాగించగా, ఇప్పుడు ఆయన కుమారుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి అదే స్ఫూర్తితో ఈ కేంద్రాన్ని నడిపిస్తున్నారు. మహబూబ్‌నగర్ - రాయచూరు అంతర్రాష్ట్ర రహదారిపై ఈ కేంద్రం ఉన్నందున, ప్రయాణికులు ఇక్కడ ఆగి సేదతీరుతున్నారు. మార్చి నుండి మే వరకు మూడు నెలల పాటు ఉచితంగా రాగి అంబలిని అందిస్తుండటంతో, ప్రయాణికులంతా "రాగి అంబలి దాత.. వెంకారెడ్డి తాత" అంటూ ఈ కుటుంబం చేస్తున్న సేవలను కొనియాడుతున్నారు.

# గ్రామ అభివృద్ధియే మా లక్ష్యం

**సర్పంచ్ రజిత పరశురాం**

**నేటి సాక్షి, జగదేవపూర్:** గ్రామ అభివృద్ధియే తమ ప్రధాన లక్ష్యమని సర్పంచ్ రజిత పరశురాం పేర్కొన్నారు. ఈజీఎస్ (ఉపాధి హామీ) పథకం కింద మంజూరైన నాలుగు లక్షల రూపాయల నిధులతో శుక్రవారం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రధాన సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని, ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. గ్రామంలో నిరంతరం పర్యటిస్తూ ప్రజల ఇబ్బందులను తెలుసుకుంటున్నామని, గుర్తించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ భూమయ్య, కార్యదర్శి నరేందర్ పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు మల్లేశం, అశోక్, నీరజ, లక్ష్మి, రాధ, శ్రీరామ్ రెడ్డి, ఆంజనేయులు, పద్మ మరియు నాయకులు ఎల్లారెడ్డి, శ్రీకాంత్, నరేష్, నరసయ్య తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నర్సింహులపేటలో ఇసుక మాఫియా 'స్వేచ్ఛా' రాజ్యం

- అధికారుల మౌనం సంచలనం!
- ఇందిరమ్మ ఇళ్ల ముసుగులో కోట్ల దందా.. ఆకేరు వాగులో పీక్‌కు చేరిన దోపిడీ
- 25 ట్రాక్టర్లకు ప్రత్యేక రక్షణ? సామాన్యుల వాహనాలపైనే కేసులా?
- పంట పొలాల్లో భారీ ఇసుక డంప్‌లు.. ఒక్కో ట్రిప్పు రూ. 4 వేలకు విక్రయం
- జిల్లా యంత్రాంగం నిద్రపోతోందా? మాఫియా అక్రమాలపై ప్రజల ఆగ్రహం

**నేటి సాక్షి, మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం ప్రస్తుతం ఇసుక మాఫియాకు అడ్డాగా మారింది. ఇక్కడ సాగుతున్న అక్రమ దందాను చూస్తుంటే "ప్రభుత్వ పాలన కంటే మాఫియా రాజ్యమే నడుస్తోందా?" అన్న అనుమానాలు మండల ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ప్రకృతి ప్రసాదించిన సహజ సంపదను కాపాడాల్సిన అధికారులు, కళ్లముందే దోపిడీ జరుగుతున్నా పట్టించుకోకపోవడం వెనుక భారీ హస్తం ఉందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పేదల కోసం నిర్మించే ఇందిరమ్మ ఇళ్ల పేరును అడ్డం పెట్టుకుని కొందరు కేటుగాళ్లు కోట్లు గడిస్తున్నారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన దానికంటే రెట్టింపు స్థాయిలో ఆకేరు వాగు నుంచి ఇసుకను తరలిస్తున్నారు. ముఖ్యంగా లోక్యతండా గ్రామ పంచాయతీ పరిధిలోని పంట పొలాల మధ్య 30 నుండి 50 ట్రాక్టర్ల మేర భారీ ఇసుక డంప్‌లను ఏర్పాటు చేసి, వాటిని బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. ఒక్కో ట్రిప్పును రూ. 3,000 నుండి రూ. 4,000 వరకు విక్రయిస్తూ నిత్యం లక్షల రూపాయల లావాదేవీలు సాగిస్తున్నారు. మండలంలో సుమారు 25 ట్రాక్టర్లకు 'ప్రత్యేక అనుమతులు' ఉన్నాయనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ వాహనాలు వాగులో నుంచి ఇసుక తరలిస్తుంటే అధికారులు అటువైపు చూడటం లేదని, అదే సమయంలో సామాన్యుల ట్రాక్టర్లు కనిపిస్తే కేసులు నమోదు చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. పోలీస్, మైనింగ్ శాఖల సమన్వయ లోపం లేదా అంతర్గత అవగాహన వల్లే ఈ దోపిడీ



నిర్భయంగా సాగుతోందని విమర్శలు వస్తున్నాయి. స్థానిక ఎమ్మెల్యే ఇసుక అక్రమ రవాణాపై కఠిన హెచ్చరికలు చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో అధికారులు వాటిని బుట్టదాఖలు చేయడం గమనార్హం. ప్రజాప్రతినిధుల మాటలకే విలువ లేకపోతే సామాన్య ప్రజల గోడు ఎవరు వింటారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఆకేరు వాగు ఖాళీ అవుతున్నా పట్టించుకోని అధికారుల తీరుపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని, అక్రమ డంప్‌లను సీజ్ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని నర్సింహులపేట మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కోరుట్ల బీజేపీ అధ్యక్షుడిగా కస్తూరి లక్ష్మీనారాయణ



**నేటి సాక్షి, కోరుట్ల, (రాధారపు నర్సయ్య):** కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షుడిగా 11వ వార్డు కౌన్సిలర్ కస్తూరి లక్ష్మీనారాయణ నియమితులయ్యారు. శుక్రవారం కోరుట్ల నియోజకవర్గ నేత డాక్టర్ అనూప్ రావు నివాసంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్ సమక్షంలో లక్ష్మీనారాయణకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పట్టణంలో ప్రజా సమస్యలపై బీజేపీ తరఫున గళం విప్పాలని, మున్సిపల్ పరిధిలోని అవినీతి, అక్రమాలపై బలమైన పోరాటాలు చేయాలని సూచించారు. అనంతరం నూతన అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, డాక్టర్ అనూప్ రావు, రుద్ర శ్రీనివాస్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పట్టణంలో పార్టీని అట్టడుగు స్థాయి నుండి బలోపేతం చేస్తానని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల వాసు, బొడ్ల రమేష్, గుంటుక సదాశివ్, చెట్లపెల్లి సాగర్, ఎర్ర రాజేందర్, ధోనికెల నవీన్, సంకట విజయ్, రాగంశెట్టి సాయికృష్ణ, తులసి కృష్ణ, బేక్కం అశోక్, రాధారాపు సత్యనారాయణ, ప్రేమ్ సాగర్, రాహుల్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రంజాన్ ఆత్మీయతను చాటిన తోఫా కిట్ల పంపిణీ

- ఊడేం సారిక శ్రీనివాస్ రెడ్డి

**నేటి సాక్షి, గజ్వేల్ :** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఊడేం సారిక శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముస్లిం కుటుంబాలు పాల్గొన్నాయి. ముస్లిం సోదరులకు నిత్యావసర సరుకులతో కూడిన తోఫా కిట్లను అందజేస్తూ ఊడేం సారిక శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రంజాన్ మాసం త్యాగం, నియమం మరియు సేవాభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. సమాజంలోని పేద వర్గాలకు తోడ్పాటు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, తమ వంతుగా ఈ చిన్న సహాయం అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.



ఉచిత బియ్యం, ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, మహిళా సాధికారత పథకాలతో పాటు మైనారిటీల కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రత్యేక పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం పెంపొందించడానికి ఇటువంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ డైరెక్టర్ గుండు లక్ష్మణ్, మైనార్టీ నేతలు మహమ్మద్ బాబా, షఫీ, రాంబాబు, పెరిక నాగరాజు, బద్రి, పాండే, నాగరాజు, శీర్ల కృష్ణ, గజ్వేల్ సాయిలు మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళలు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# జనగణన కార్యక్రమాన్ని ప్రణాళికబద్ధంగా నిర్వహించాలి



- జిల్లా అదనపు కలెక్టర్లు

**నేటి సాక్షి, జగిత్యాల బ్యూరో( రాధారపు నర్సయ్య):** జనగణన కార్యక్రమాన్ని అత్యంత సమగ్రంగా, ప్రణాళికబద్ధంగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, బి.రాజ గౌడ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో 'జనగణన 2027' తొలి దశ హౌస్ లిస్టింగ్, హౌసింగ్ సెన్సస్‌పై నిర్వహించిన మూడు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ.. భవిష్యత్తులో దేశ అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపకల్పనకు జనగణన గణాంకాలే కీలకమని పేర్కొన్నారు. శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో స్పష్టంగా అమలు చేయాలని సూచించారు. జనగణనలో సమాచారం అందించడం ప్రతి పౌరుని బాధ్యత అని, ఎవరైనా సమాచారం నిరాకరించినా లేదా తప్పుడు వివరాలు ఇచ్చినా చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని వారు స్పష్టం చేశారు. ఎన్యుమరేటర్లు డిజిటల్ సాఫ్ట్‌వేర్ వినియోగం, గృహాల వివరాలు, మౌలిక సదుపాయాల నమోదులో ఖచ్చితత్వం పాటించాలని తెలిపారు. మే 11 నుంచి జనగణన ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉందని, అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ జాతీయ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏవో హకీమ్ సహా వివిధ మండలాల తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పవిత్ర పుణ్య క్షేత్రాల వద్ద అక్రమంగా మందు, మాంసం విక్రయం.

## చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు.


**నేటి సాక్షి, (మంచిర్యాల్ ) :** మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం గూడెం గ్రామంలో ఉన్నటువంటి సత్యనారాయణ స్వామి ఆలయశీ  ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే పవిత్ర పుణ్యక్షేత్రం గా  ప్రసిద్ధి చెందింది. ఇక్కడ సత్యనారాయణ స్వామి ఆలయం ఒకటే కాకుండా ఆంజనేయ స్వామి ఆలయము, అయ్యప్ప స్వామి ఆలయము, మరియు షిరిడిసాయిబాబా ఆలయము ఇక్కడ ప్రసిద్ధి చెందినవి. ఈ ఆలయాలకు కూతవేటు దూరంలోనే గంగా నది ఉంది. వివిధ రాష్ట్రాల నుండి భక్తులు ఇక్కడికి అధికంగా విచ్చేసి  గంగా నదిలో స్నానం చేసి ఈ ఆలయాలలో భక్తి, శ్రద్ధలతో దేవుళ్లను దర్శించుకుంటారు. అయితే ఈ ఆలయాల పరిసర ప్రాంతాలలో విచ్చలవిడిగా  బెల్టు షాపులు నడుపుతూ ఇక్కడికి వచ్చే భక్తులకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు వాటి నిర్వాహకులు. అలాగే ఈ బెల్ట్ షాపుల నిర్వాహకులు బార్లను తలపించే విధంగా మందుతోపాటు మటన్, చికెన్, చేపలు వండుతూ మందుబాబులకు అధిక రేట్లతో మద్యం అమ్ముతూ ప్రజల జేబులకు తూట్లు పొడుస్తున్నారు. ఈ తతంగాన్ని చూసిన కొందరు భక్తులు పవిత్ర పుణ్యక్షేత్రాల వద్ద ఇలాంటి దందా లు ఏంటని ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఈ వ్యవహారం ఎదేచ్ఛగా మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతున్నా పట్టించుకోని సంబంధిత ఎక్సైజ్ అధికారులు. సంబంధిత



అధికారులకు తెలిసే ఈ వ్యవహారం అంతా నడుస్తుంది అని వారికి ముట్టే మాముల్లు యధావిధిగా వారికి ముడుతున్నందుకే వారు ఎలాంటి రైడింగులు, కేసులు చేయడం లేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ఇలాంటి అక్రమ వ్యాపారులపై మరియు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ అక్రమ దందాలను వెంటనే అరికట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రంజాన్ ముబారక్

నిశీథ గగన గర్భంలో నీలిమను చీల్చిన నెలవంక,
నిశ్శబ్దాన్నే నాదముగా మలిచిన పవిత్ర సంకేతం 'రంజాన్'.!
కాలచక్రపు గర్భగుహలో కలుగజేసే ఆత్మ జాగరణ,
కర్మల కన్నాడిలో మనిషిని తానే దర్శించుకునే దివ్య సమయం.!
'ఆకలి' ఇది కేవలం శరీర వ్యధ కాదు,
ఇది మనసును మేల్కొలిపే మౌన ఉపన్యాసం.!
పేదవాడి కడుపులో మ్రోగే ఖాళీ శబ్దం,
సమాజపు నిర్లక్ష్యానికి ప్రతిధ్వని..దాన్ని వినమని చెప్పే రంజాన్ ధ్వని.!
'ఉపవాసం' ఇది ఆహార నిరాకరణ కాదు,
ఇది ఆత్మను ఆరాధించే అగ్ని యజ్ఞం.!
ఇంద్రియాల ఆందోళనలను అణచి,
మనసు మలినాలను దహించే మహా తపస్సు.!
నమాజ్ పిలుపులో నడిచే ప్రతి అడుగు,
దైవానికి చేరువయ్యే సత్య మార్గం.!
ప్రార్థనలో జారే ప్రతి కన్నీటి బిందువు,
పాపాలను పారద్రోలే పవిత్ర గంగ.!
'ద్వేషం' దహనమై భస్మమవ్వాలి.!
'అహంకారం' అస్తమించిపోవాలి.!
ప్రేమే పరమ మంత్రంగా మారి,
మనిషి మనిషికి దైవ రూపమై నిలవాలి.!
'జకాత్' ఇది దానం కాదు, ధర్మ స్వరూపం.!
పేదవాడి చేతిలో పడే ప్రతి గింజ,
దైవ కృపగా మొలకెత్తి
సమానత్వపు వృక్షమై విరాజిల్లాలి.!
'రంజాన్' ఇది ఒక మాసం కాదు,
ఇది మానవత్వానికి మహాగ్రంథం.!
ఇది కేవలం ఆచారం కాదు,
ఇది ఆత్మను ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లే సాధన.!
నెలవంక చిరునవ్వు వెనుక దాగిన సందేశం.!
'మనసు మారితే ప్రపంచం మారుతుంది' అనే సత్యం.!
అందుకే ఈ పవిత్ర వేళలో
మనలోని చీకట్లను చీల్చి వెలుగై మారుదాం.!
'అల్లాహ్' కరుణ కిరణాలు ప్రపంచాన్ని తాకగా,
ప్రతి హృదయం ప్రార్థనగా మారాలి;
ప్రతి మనిషి ప్రేమగా మారాలి;
ప్రతి జీవితం శాంతి గీతంగా మారాలి.!
ఇదే రంజాన్ సందేశం ఇదే మానవ ధర్మం.!
అల్లాహ్ ఈ రంజాన్ మాసం వేళ మీకు, మీ
కుటుంబ సభ్యులకు
శ్రేయస్సుతోపాటు  ఆయురారోగ్యాలను
ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ
రంజాన్ పండుగ శుభాకాంక్షలు.








**మంజుల పత్తిపాటి**
మాజీ ఆలేరు
వ్యవసాయ మార్కెట్
కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి
జిల్లా, తెలంగాణ.
9347042218

# గంగమ్మకు రాహుకాల అభిషేకాలు



**నేటి సాక్షి, చౌడేపల్లి :** చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ఆలయంలో రాహుకాల అభిషేకాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నూతన సంవత్సరాది శ్రీ పరాభవ నామ సంవత్సరం రెండో రోజున, శుక్రవారం కావడంతో ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య దంపతుల సమక్షంలో అమ్మవారికి శాస్త్రోక్తంగా అభిషేక సేవలు పూర్తి చేశారు. రాహుకాల అభిషేకం అనంతరం గంగమ్మను విశేషంగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో, ఉప కమిషనర్ ఏకాంబరం ఆధ్వర్యంలో అధికారులు, అర్చక సిబ్బంది అన్ని వసతులను సమకూర్చారు. భక్తులు క్యూలైన్లలో వేచి ఉండి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మరియు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

# వైష్ణవి మాత ఆలయంలో పూజలు




**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** చౌడేపల్లి మండలం పుదిపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో శ్రీ పరాభవ నామ సంవత్సరం, చైత్రమాసం, వసంత నవరాత్రుల్లో రెండవ రోజున ఆలయ అర్చకరాలు శ్రావణి అమ్మవారికి ఉదయమే పంచామృత అభిషేకం చేసి అమ్మవారిని ఎంతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. చౌడేపల్లి, పుంగనూరు, రామసముద్రం, చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. అమ్మవారి సన్నిధిలో మహిళలు సౌందర్యలహరి పారాయణం, కుంకుమార్చనలు చేసుకున్నారు. ఈరోజు ఉభయదారులుగా రామసముద్రానికి చెందిన రమేష్ బాబు, సుమలతలు వ్యవహరించారు. ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా ఉన్నం రాజశేఖర్ నియామకం



**నేటి సాక్షి, తిరుమలాయపాలెం :** తిరుమలాయపాలెం మండలానికి చెందిన ఉన్నం రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలు జారీ చేశారు. దమ్మాయిగూడెం మాజీ సర్పంచ్ ఉన్నం సత్యనారాయణ కుమారుడైన రాజశేఖర్, పార్టీ అభివృద్ధికి మరియు సామాజిక సేవలో అందిస్తున్న సహకారాన్ని గుర్తించి అధిష్టానం ఈ పదవిని అప్పగించింది. రాజశేఖర్ నియామకం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు బెల్లం శ్రీనివాస్, కొప్పుల అశోక్ మరియు పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.





# ఈద్ కా 'చాంద్' ముబారక్!

## నేడు 'ఈద్-ఉల్-ఫితర్'

**దాతృత్వం.. ధార్మిక చింతన..**
**క్రమశిక్షణ.. ఆదుకునే గుణం..**
**మార్పుకు అవకాశం..**
**ఇదే 'రంజాన్' పండుగ పరమార్థం.!**

**మానవ హృదయంలోని చీకట్లను చీల్చి, దైవ కరుణా కిరణాలతో వెలుగులు నింపే పవిత్ర యజ్ఞం 'రంజాన్'. నెల రోజుల పాటు కఠోరమైన ఉపవాస దీక్షలు, నిరంతర ప్రార్థనలు, నిరుపేదల పట్ల అపారమైన కరుణతో సాగిన ఆధ్యాత్మిక ప్రయాణం నేడు 'ఈద్-ఉల్-ఫితర్' వేడుకగా పరిపూర్ణమవుతోంది. చంద్రవంక దర్శనంతో ముస్లిం సోదరుల ఆత్మలు పవిత్రతతో పరవశిస్తున్నాయి. రంజాన్ అంటే కేవలం ఒక పండుగ మాత్రమే కాదు; అది మనిషి తనలోని అహంకారాన్ని అస్తమింపజేసి, నైతిక విలువల వైపు వేసే ప్రతి అడుగు. ఉపవాసం ద్వారా స్వీయ నియంత్రణను, జకాత్ ద్వారా సామాజిక సమతుల్యతను సాధించడమే ఈ మాస పరమార్థం. ద్వేషం భస్మమై, ప్రేమే పరమ మంత్రంగా వెలుగొందే ఈ పవిత్ర వేళలో విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని చాటిచెబుదాం.**

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య )





దేశవ్యాప్తంగా రంజాన్ పర్వదిన వేడుకలు



### ప్రార్థనలతో నిండే ప్రతి రోజు

రంజాన్ నెలలో ప్రతి రోజు ఐదు సార్లు నమాజ్ ఆచరించడం ముస్లింలకు తప్పనిసరి. పజర్, జోహర్, అసర్, మగ్రిబ్, ఈషా నమాజ్‌ల ద్వారా అల్లాహ్‌ను స్మరిస్తారు. ఖురాన్ పారాయణం, ప్రార్థనలు, ధ్యానం ద్వారా ఆత్మశుద్ధి సాధిస్తారు. ప్రతి క్షణాన్ని ఆధ్యాత్మికతతో నింపే ఈ మాసం భక్తి, నియమాలకు ప్రతీకగా నిలుస్తుంది.



### 'ఉపవాసం'..శరీర వ్యథ కాదు, ఆత్మ యజ్ఞం.!

రంజాన్‌లో సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు ఆహారం, పానీయాలు, ఇంద్రియ సుఖాల నుంచి దూరంగా ఉండటమే ఉపవాసం. ఇది కేవలం శారీరక నిరాహారం కాదు.! ఇది మనసును మేల్కొలిపే మౌన ఉపన్యాసం. ఆకలి ద్వారా పేదవాడి బాధను అనుభవించి, సమాజంలోని నిర్లక్ష్యానికి ప్రతిధ్వనిగా మారుతుంది. ఉపవాసం ఇంద్రియాల ఆందోళనలను అణచి, మనసు మలినాలను దహించే మహా తపస్సుగా పరిగణించబడుతుంది. ఇది స్వీయ నియంత్రణ, దైవ భక్తి, తక్వా (దైవ భయం)ను పెంచి, ఆత్మను శుద్ధి చేస్తుంది. ఈ ప్రక్రియలో మనిషి తన కర్మలను పరిశీలించుకుని, తానే తనను దర్శించుకునే దివ్య సమయంగా మారుతుంది.

### 'నమాజ్'.. దైవ సన్నిధికి చేరువయ్యే మార్గం

రంజాన్‌లో ప్రతి అడుగు నమాజ్ (ప్రార్థన) వైపు వేయబడుతుంది. ఐదు వేళల ప్రార్థనలతో పాటు, తరావీహ్ నమాజ్‌లు, రాత్రి ప్రార్థనలు ఈ మాసంలో మరింత గాఢంగా జరుగుతాయి. ప్రతి కన్నీటి బిందువు పాపాలను కడిగే పవిత్ర గంగగా భావిస్తారు. ద్వేషం భస్మమై, అహంకారం అస్తమించి, ప్రేమే పరమ మంత్రంగా మారాలనే సందేశం ఇక్కడ స్పష్టంగా కనిపిస్తుంది. ఈ ప్రార్థనలు మనిషిని దైవానికి చేరువ చేస్తాయి, ఆత్మీయ ఉన్నతిని అందిస్తాయి.

### 'జకాత్'..ధర్మ స్వరూపంగా మారిన దానం

రంజాన్ దానధర్మాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంది. జకాత్ కేవలం దానం కాదు.! ఇది ధర్మ స్వరూపం. సంపన్నులు తమ సంపదలో నిర్దిష్ట భాగాన్ని (సాధారణంగా 2.5%) పేదలకు, అవసరాలున్నవారికి అందజేయాలి. ఇది సమాజంలో సమానత్వపు వృక్షాన్ని పెంచుతుంది. పేదవాడి చేతిలో పడే ప్రతి గింజ దైవ కృపగా మొలకెత్తి, సామాజిక న్యాయాన్ని సాధిస్తుంది. రంజాన్‌లో జకాత్, సదకా (స్వచ్ఛంద దానం), ఫిత్రా వంటివి పెరిగి, సమాజంలోని అసమానతలను తగ్గిస్తాయి.

### 'రంజాన్ సందేశం'.. మనసు మారితే ప్రపంచం మారుతుంది

రంజాన్ ఒక ఆధ్యాత్మిక ప్రయాణం..ఇది శాంతి, ప్రేమ, కరుణ, సహనం వంటి మానవీయ విలువలను పెంపొందిస్తుంది. ఈ మాసంలో మనలోని చీకట్లను చీల్చి, అల్లాహ్ కరుణ కిరణాలతో వెలుగొందాలి. ప్రతి హృదయం ప్రార్థనగా, ప్రతి మనిషి ప్రేమగా, ప్రతి జీవితం శాంతి గీతంగా మారాలి. ఇదే రంజాన్ యొక్క గాఢ సందేశం..మానవ ధర్మం యొక్క సారాంశం. ఈ పవిత్ర వేళలో ఆత్మ శుద్ధి చేసుకుని, సమాజ సేవలో ముందుకు రావడమే దీని అసలు లక్ష్యం.. 'ఈద్ ముబారక్'.!!

### 'ఖురాన్' అవతరించిన పవిత్ర మాసం

పవిత్ర రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత ముఖ్యమైనది. ఈ నెలలోనే దివ్య ఖురాన్ భూమిపై అవతరించిందని విశ్వసిస్తారు. ఈ సందర్భంగా ముస్లింలు నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు (రోజాలు) నిష్ఠగా ఆచరిస్తారు. దాతృత్వం, భక్తి, నియమ నిష్ఠల సమ్మేళనం అయిన ఈ మాసం మానవాళికి సన్మార్గాన్ని చూపిస్తుంది. చెడు అలవాట్లను విడిచి మంచి మార్గంలో నడవాలని కోరుకునే వారికి రంజాన్ ఒక ఆధ్యాత్మిక అవకాశం. తెల్లవారుజామున సహర్‌తో ఉపవాసం ప్రారంభించి, సాయంత్రం వరకు నీరు కూడా తాకకుండా కఠిన నియమాలతో దీక్ష కొనసాగిస్తారు. దీనివల్ల





### మానవత్వానికి మహాగ్రంథం

**పవిత్ర రంజాన్ మాసం ఇస్లామీయ చంద్ర క్యాలెండర్‌లో తొమ్మిదవ నెలగా వస్తుంది. ఈ నెలలోనే పవిత్ర ఖురాన్ అవతరించిందని ముస్లిం విశ్వాసం. నెలవంక చిరునవ్వుతో ప్రారంభమయ్యే ఈ మాసం కేవలం ఆచారాల సమాహారం కాదు; ఇది ఆత్మ జాగరణకు, ఆధ్యాత్మిక పరిశుద్ధతకు మరియు మానవ సమాజంలో సమానత్వ భావనకు ఒక మహా సాధనంగా నిలుస్తుంది. రంజాన్ ఒక మాసం మాత్రమే కాదు; ఇది మానవత్వానికి ఒక మహా గ్రంథం లాంటిది – దీని ద్వారా మనిషి తనలోని చీకట్లను చీల్చి, వెలుగును స్వీకరించే అవకాశం పొందుతాడంటారు మత పెద్దలు.**

నేటి సాక్షి
TGTEL/25/A1737


## పెద్దమసాన్‌పల్లిలో ఇఫ్తార్ విందు



**నేటి సాక్షి తొగుట.. (వడ్డే నరసింహులు):** గత 10సంవత్సరాలుగా రంజాన్ తోపా కిట్టులు పంపిణి చేయడం జరిగింది సర్పంచ్ మాట్లాడుతూ ఈ తోఫా కిట్లు వారి ఉపవాస దీక్షలలో ఉపశమనాన్ని కలిగిస్తాయని తెలిపారు. పండుగలు మతసామరస్యానికి ప్రతీకలని, అందరూ కలిసిమెలిసి ఆనందంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోయిన శ్రీనివాస్ వార్డు సభ్యులు అంబిగళ్ళ కిషన్ తాళ్ల స్వామి బెల్లరాజు బిఆర్ఎస్ నాయకులు పన్యాల మధుసూదన్ రెడ్డి బోయిని రాములు మరియు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మేడిపల్లిలో ఇఫ్తార్ విందు

**పాల్గొన్న సర్పంచ్ మకిలి దాసు**



**నేటి సాక్షి, మేడిపల్లి :** పవిత్ర రంజాన్ మాసం ముగింపు సందర్భంగా మేడిపల్లి గ్రామ ముస్లిం సోదరులకు సర్పంచ్ మకిలి దాసు శుక్రవారం ఘనంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మిత్రులతో కలిసి విందులో పాల్గొన్న సర్పంచ్, వారికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలో హిందూ ముస్లింలు సోదరభావంతో మెలగడం సంతోషదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోపారపు అర్జున్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దేశవేని కృష్ణ, ఆర్మూర్ హరీష్, మోతే చారి, డబ్బా బాబు గౌడ్, ఎండీ అన్సర్, తోపారపు నవీన్, బంద్ర అనిల్, ఆర్మూరి వంశి మరియు గ్రామ ముస్లిం పెద్దలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**బస్సు ప్రయాణికులకు సైబర్ క్రైమ్, డ్రగ్స్‌పై అవగాహన**



**నేటి సాక్షి, వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా శుక్రవారం వికారాబాద్ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వికారాబాద్ సీఐ రఘు కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రన్నింగ్ బస్సుల్లోనే ప్రయాణికులతో ముచ్చటించి డ్రగ్స్ దుష్ప్రభావాలు, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. పోలీస్ శాఖ అందిస్తున్న ఈ సందేశం పల్లెపల్లెకూ చేరాలనే ఉద్దేశంతో ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. అపరిచిత వ్యక్తులకు ఓటీపీలు చెప్పవద్దని, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సీఐ రఘు కుమార్ ప్రయాణికులకు సూచించారు. పోలీసుల చొరవపై ప్రయాణికుల నుండి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

## మాదాపూర్‌ల క్రికెట్ టోర్నమెంట్



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలంలోని మాదాపూర్ గ్రామంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను సర్పంచ్ మాదరి శ్రీనివాస్ ఘనంగా ప్రారంభించారు. మైదానంలో క్రీడాకారులను పరిచయం చేసుకున్న అనంతరం ఆయన టాస్ వేసి పోటీలను మొదలుపెట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, ఇది శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బండి తిరుపతి, కాంతాల రాజిరెడ్డి, గంగాధర మహేందర్, దమ్మ గళ్ళ శేఖర్, కన్నం ప్రవీణ్ కుమార్, కత్తి ఆంజనేయులు, కుమ్మరి సురేష్, సంపత్తి శంకర్, కత్తి శ్రీనివాస్ మరియు టోర్నమెంట్ మేనేజ్మెంట్ సభ్యులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 8వ వార్డులో ముగిసిన సీసీ రోడ్డు నిర్మాణం



- **మంత్రి వివేక్ వెంకటస్వామికి కృతజ్ఞతలు**

**నేటి సాక్షి, మంచిర్యాల, శ్రీధర్ దమ్మ:** మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎనిమిదవ వార్డు తిమ్మాపూర్ గ్రామంలో సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న సిసి రోడ్డు నిర్మాణం ఎట్టకేలకు పూర్తయింది. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చొరవతో సుమారు 5 లక్షల రూపాయల ుఖఖీ×ణజ నిధులతో 12 ఫీట్ల వెడల్పు, 60 మీటర్ల పొడవు గల ఈ అంతర్గత రహదారిని నిర్మించారు. 2019 నుండి ఈ కాలనీలో నివాసం ఉంటున్న ప్రజలు సరైన రోడ్డు సౌకర్యం లేక వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడేవారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో ఈ సీజన్‌లో వార్డులో ఇది మూడవ సిసి రోడ్డు నిర్మాణం కావడం గమనార్హం. ఈ సందర్భంగా కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రి గారికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు పందిరి లింగయ్య, అనవేనా సతీష్, గట్టు నవీన్, సంజీవ రెడ్డి, యాదగిరి తిరుపతి, కుర్మా సురేందర్ తదితరులు కాలనీ వాసుల సమక్షంలో కొబ్బరికాయలు కొట్టి రోడ్డును పరిశీలించారు. మంత్రి గారి నాయకత్వంలో వార్డులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా నాయకులు వార్డు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ నివాసితులు రామారావు, శ్రీనివాసు, భీమా నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# మనుమడి ప్రాణం కోసం పోరాడి.. అప్పుల బాధతో తాత ప్రాణత్యాగం



**నేటి సాక్షి, కోరుట్ల ,(రాధారపు నర్సయ్య):** కోరుట్ల పట్టణంలోని డాక్ బంగ్లా ప్రాంతంలో అత్యంత హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. తన మూడు ఏళ్ల మనుమడిని ప్రాణాంతక వ్యాధుల నుండి కాపాడుకోవాలనే తపనతో సర్వం కోల్పోయిన ఓ తాత, చివరకు అప్పుల భారం తాళలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానిక సమాచారం ప్రకారం.. వీరమల్ల ప్రసాద్ (48) అనే వ్యక్తి కిరాణా షాపు నడుపుకుంటూ జీవనం సాగించేవాడు. ఆయన కూతురు కుమారుడైన చిన్నారి శివ నరేంద్రకు గుండెలో రంధ్రంతో పాటు క్యాన్సర్ వ్యాధి కూడా ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. ఆ చిన్నారి ప్రాణాలు కాపాడేందుకు ప్రసాద్ సుమారు 45 లక్షల రూపాయల వరకు ఖర్చు చేశాడు. ఆర్థికంగా చితికిపోయిన ప్రసాద్, అప్పుల వారి వేధింపులు ఎక్కువ కావడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. తనకున్న ఇంటిని అమ్మకానికి పెట్టినా సమస్యలు తీరకపోవడంతో జీవితంపై విరక్తి చెందాడు. శుక్రవారం ఉదయం షాపు వద్ద ఉన్న భార్య కావ్యతో స్నానం చేసి వస్తానని చెప్పి ఇంటికి వెళ్లిన ప్రసాద్, అక్కడ పురుగుల మందు గోళీలు మింగి ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య ఇంటికి వచ్చి చూసేసరికి ఆయన బెడ్ మీద నురగలు కక్కి మృతి చెంది ఉన్నాడు. ఈ ఘటనపై భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ చిరంజీవి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. మనుమడి కోసం ప్రాణత్యాగం చేసిన ప్రసాద్ మృతితో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## మెట్‌పల్లిలో ఆన్ సైట్ ఎఫ్ఐఆర్




- **రోడ్డు ప్రమాద బాధితులకు ఆసుపత్రిలోనే పోలీస్ సేవలు**

**నేటి సాక్షి, మెట్‌పల్లి, రాధారపు నర్సయ్య:** ప్రజలకు వేగవంతమైన పోలీస్ సేవలు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్ శాఖ ప్రవేశపెట్టిన 'ఆన్ సైట్ ఎఫ్ఐఆర్' విధానం మెట్‌పల్లిలో సత్ఫలితాలను ఇస్తోంది. శుక్రవారం మెట్‌పల్లి పట్టణంలోని న్యూ బస్టాండ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో శాంతినగర్‌కు చెందిన పనటి దుర్గయ్య (65) అనే వృద్ధుడు ఆర్టీసీ బస్సు ఢీకొని మృతి చెందారు. అతివేగంగా, అజాగ్రత్తగా బస్సు నడిపిన డ్రైవర్ మరిపల్లి నారగౌడ్ ఢీకొట్టడంతో దుర్గయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆయన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబం పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా, ఎస్ఐ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు నేరుగా ఆసుపత్రికే చేరుకున్నారు. మృతుడి భార్య పనటి విజయ ఇచ్చిన ఫిర్యాదును ఆసుపత్రిలోనే స్వీకరించి, 'ఆన్ సైట్ ఎఫ్ఐఆర్' విధానం ద్వారా అక్కడికక్కడే కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఈ నూతన విధానాన్ని అమలు చేస్తున్నామని, దీనివల్ల బాధితులకు వ్యయప్రయాసలు తగ్గి తక్షణ న్యాయం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు.

## క్రీడాకారుల ఉదారత

**గెలిచిన ప్రైజ్ మనీని తలసేమియా బాధితురాలికి అందజేత**



**నేటి సాక్షి, నారాయణపేట, (ఇమామ్ సాబ్):** నారాయణపేట మండలం బండగుండ గ్రామంలో నిర్వహించిన బీపీఎల్ (బండగుండ ప్రీమియర్ లీగ్) క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు తమ ఉదారతను చాటుకున్నారు. టోర్నమెంట్‌లో విజయం సాధించి గెలుచుకున్న 10,000 రూపాయల బహుమతి మొత్తాన్ని సామాజిక సేవ కోసం వినియోగించాలని నిర్ణయించుకున్నారు. మద్దూరు మండలం చెన్నారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబంలోని చిన్నారి తలసేమియా వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కృష్ణారెడ్డి అండ్ టీం సభ్యులు, తమకు వచ్చిన ప్రైజ్ మనీని ఆ పాప ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రామచంద్ర మాట్లాడుతూ.. కేవలం ఆటలోనే కాకుండా మానవత్వంలోనూ క్రీడాకారులు విజేతలుగా నిలిచారని కొనియాడారు. కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలవడం గొప్ప విషయమని, ప్రతి ఒక్కరూ ఇటువంటి సేవా గుణాన్ని అలవరుచుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజేత జట్టు సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.

## కాంగ్రెస్ మండలాధ్యక్షుడిపై చర్యలు తీసుకోవాలి




**బీఆర్ఎస్ డిమాండ్**

**నేటి సాక్షి, తిమ్మాపూర్:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నేదునూరు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వేసిన శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బండారి రమేశ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఎల్ఎండీ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. గురువారం నేదునూరులో వీఓ భవన నిర్మాణ భూమిపూజకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరైన సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గతంలోనే అదే స్థలంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శిలాఫలకం వేయగా, దానిని గమనించిన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బండారి రమేష్ ఆవేశంతో పగలగొట్టారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఈ మేరకు ఎంపీడీవో రాజీవ్ మల్హోత్రకు కూడా ఫిర్యాదు అందజేశారు. ప్రజాప్రతినిధులు వేసిన శిలాఫలకాలను ధ్వంసం చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని, నిందితుడిపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల రమేష్, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, సర్పంచులు ఎలుక ఆంజనేయులు, గాండ్ల శ్రీనివాస్, నాయకులు అశోక్ రెడ్డి, పొన్నం అనిల్ గౌడ్, మాతంగి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న సయ్యద్ మాజీద్

**భక్తులు, పశువుల కోసం చేతిపంపు ఏర్పాటు**



**నేటి సాక్షి, కొమరం భీం ఆసిఫాబాద్ :** ఆసిఫాబాద్ పట్టణంలోని పెద్ద వాగు బ్రిడ్జి సమీపంలో గల మహబూబ్ సుభాని (జెండాల) వద్ద భక్తుల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన చేతిపంపును శుక్రవారం మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ ప్రారంభించారు. పట్టణానికి చెందిన సయ్యద్ మాజీద్ తన సొంత ఖర్చులతో ఈ బోర్వెల్ మరియు చేతిపంపును ఏర్పాటు చేసి తన సామాజిక బాధ్యతను చాటుకున్నారు. భక్తులతో పాటు అటుగా వెళ్లే పశువుల దాహార్తిని తీర్చేందుకు ప్రత్యేకంగా నీటి కొండిని కూడా నిర్మించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ మాట్లాడుతూ.. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పక్షులు, పశువుల కోసం నీటి వసతి కల్పించడం అభినందనీయమని కొనియాడారు. సమాజం పట్ల బాధ్యతతో సయ్యద్ మాజీద్ చేసిన ఈ కృషిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ జావిద్, మైనారిటీ నాయకులు సయ్యద్ ఆబిద్, సయ్యద్ ఉబెద్, ముబాషిర్, అబ్బు తదితరులు పాల్గొన్నారు.